01-08-2023 ప్రాత:మురళి ఓంశాంతి "బాప్ దాదా" మధువనం

“మధురమైన పిల్లలూ - మాయ పీడ నుండి రక్షించుకునేందుకు తండ్రి శరణులోకి రండి, ఈశ్వరుని శరణులోకి రావడంతో 21 జన్మలకు మాయ బంధనాల నుండి విముక్తులవుతారు”

ప్రశ్న:- పిల్లలైన మీరు ఏ పురుషార్థము ద్వారా మందిర యోగ్యులుగా, పూజ్యనీయులుగా అవుతారు?

జవాబు:- మందిర యోగ్యులుగా, పూజ్యనీయులుగా అయ్యేందుకు భూతాల నుండి రక్షించుకునే పురుషార్థం చేయండి. ఎప్పుడూ ఏ భూతము ప్రవేశించకూడదు. ఎప్పుడైనా ఎవరిలోనైనా భూతాన్ని చూస్తే, ఎవరైనా క్రోధము చేస్తే లేక మోహానికి వశమైతే వారి నుండి పక్కకు వచ్చేసేయండి. పవిత్రముగా ఉంటాము అని స్వయంతో ప్రతిజ్ఞ చేసుకోండి. సత్యాతి-సత్యమైన రాఖీని కట్టుకోండి.

పాట:- నిన్ను పిలవాలని మనస్సు కోరుకుంటోంది... (తుమ్హారే బులానే కో జీ చాహ్తా హై...)

ఓం శాంతి. భక్తులు ఎల్లప్పుడూ భగవంతుడినే పిలుస్తారు. భగవంతుడిని పరమపిత అని అంటారు. ఓ పతిత పావన పరమపిత పరమాత్మా, వచ్చి పిల్లలైన మమ్మల్ని పతితుల నుండి పావనంగా తయారుచేయండి అని అంటారు. కావున తప్పకుండా అందరూ పతితులుగా ఉన్నట్లే ఎందుకంటే ఇది రావణ రాజ్యము, 5 వికారాలు సర్వవ్యాపిగా ఉన్నాయి. సత్యయుగములో కూడా 5 వికారాలు సర్వవ్యాపకంగా ఉంటాయని కాదు. అలా ఉండవు. దానిని సంపూర్ణ నిర్వికారీ ప్రపంచము అని అంటారు. ఇది సంపూర్ణ వికారీ ప్రపంచము. భారత్ సంపూర్ణ నిర్వికారిగా ఉండేది - ఇది మర్చిపోయారు. మందిరాలలోకి వెళ్ళి దేవతలను - మీరు సర్వ గుణ సంపన్నులు, సంపూర్ణ నిర్వికారులు అని మహిమ కూడా చేస్తూ ఉంటారు. ఇక్కడ సంపూర్ణ వికారులు ఉన్నారు, అందుకే తండ్రిని పిలుస్తారు. తండ్రి వచ్చి సంపూర్ణ వికారులను శరణులోకి తీసుకుంటారు. శరణాగతి ఇవ్వడం జరుగుతుంది కదా. ఇప్పుడు అందరూ శరణార్థులై ఉన్నారు, కావుననే పిలుస్తారు. ఆత్మ తండ్రిని పిలుస్తుంది - బాబా, ఆత్మలమైన మేము పూర్తిగా వికారులుగా అయిపోయాము, మీరు వచ్చి నిర్వికారులుగా చేయండి. ఒకరినొకరు హతమార్చుకుంటూ ఉంటారు, అందుకే వీరిని అసురులు అని కూడా అంటారు. భారత్ దైవీ ప్రపంచముగా ఉండేది - మనుష్యులకు ఇది తెలియదు. తప్పకుండా భారత్ దేవీ-దేవతల భూమిగా ఉండేది, వారు రాజ్యము చేసేవారు. కానీ అర్ధకల్పం నుండి మాయ మెల్ల-మెల్లగా పూర్తిగా పతితులుగా చేసేసింది, అందుకే - ఇప్పుడు మీరు వచ్చి పతితులైన మమ్మల్ని శరణులోకి తీసుకోండి అని అంటారు. భవిష్య దేవీ-దేవతలుగా అయ్యేందుకు ఇప్పుడు మీరు వచ్చి పరమపిత పరమాత్మని ఒడిని తీసుకున్నారు. ఇది ఈశ్వరీయ గాడ్ ఫాదర్లీ మిషన్, పతితులను పావనులుగా లేక ముళ్ళను పుష్పాలుగా తయారుచేసే మిషన్. పరమపిత పరమాత్మని మతమనుసారముగా ముళ్ళను పుష్పాలుగా తయారుచేయడం, నరకవాసులను స్వర్గవాసులుగా తయారుచేయడం - ఇదే పిల్లల వ్యాపారము. మీరు ఓ గాడ్ ఫాదర్, అని అంటారు, అంటే తప్పకుండా మీకు వారి గురించి తెలుసు కదా. కావున పరమాత్మ ఎక్కడ ఉన్నారు అని ఇలా అనలేరు. అరే, ఓ గాడ్ ఫాదర్, అని ఆత్మ అంటుంది. ఆత్మలు పరమాత్మను పిలుస్తారు, వారు ఈ నేత్రాలకు కనిపించరు. ఆత్మ కూడా కనిపించదు. ఇది అర్థం చేసుకోవలసిన విషయం కదా. ఆత్మ జ్యోతి స్వరూపము. పరమపిత పరమాత్మనిది కూడా అదే రూపము. తండ్రి అంటారు - ఆత్మ అయిన మీరు ఒక వస్త్రాన్ని వదిలి మరొకటి తీసుకుంటారు. ఆత్మ అయిన మీరు అవినాశీ, శరీరము వినాశీ. ఆత్మ శరీరాన్ని విడిచిపెడుతుంది. మా తండ్రి గారు మరణించారు అని అంటారు, కానీ ఆత్మ మరణించదు. ఆత్మను పిలుస్తారు. ఇది మీరు ఇప్పుడు అర్థం చేసుకుంటారు. మిగిలిన ప్రపంచములోని మనుష్యమాత్రులకు తండ్రి గురించి ఏ మాత్రము తెలియదు, అందుకే పరస్పరంలో ఎంతగా పోట్లాడుకుంటూ-గొడవపడుతూ ఉంటారు. ఇప్పుడు మిసైల్స్ తో ఏం చేస్తారో తెలియదు! వీరిని అసురులు అని అంటారు. బాబా అంటారు, నేను ఇటువంటి సృష్టిని ఏమైనా రచిస్తానా. బాబా అయితే స్వర్గాన్ని రచిస్తారు. స్వర్గానికి యజమానులుగా తయారుచేస్తారు. కావున తప్పకుండా తండ్రి రావలసి ఉంటుంది కదా. తండ్రి అంటారు - పిల్లలూ, ఎవరైతే పతితులుగా, దుఃఖితులుగా అయిపోయారో, వారిని సదా సుఖవంతులుగా తయారుచేసేందుకు నేను వచ్చాను. అక్కడ ఎవరూ - పతిత పావనా రండి లేక ఓ గాడ్ ఫాదర్ దయ చూపించండి అని అనరు. ఈ విధంగా ఎప్పుడూ పిలవరు ఎందుకంటే సుఖవంతులుగానే ఉంటారు. దుఃఖములో అందరూ తలచుకుంటారు. ఆత్మయే తలచుకుంటుంది. శరీరంతో ఉండగా సుఖ-దుఃఖాలు ఉంటాయి. శరీరము లేకపోతే ఆత్మ సుఖ-దుఃఖాలకు అతీతముగా ఉంటుంది. తండ్రి అంటారు - నేను వీరిలోకి ప్రవేశించి వీరికి బ్రహ్మా అన్న పేరును పెడతాను. ఎంతోమంది మంచి రీతిలో అర్థం చేసుకుంటారు, ఎంతోమంది అర్థం చేసుకోరు, అప్పుడు - వీరు పావన

ప్రపంచములోకి వెళ్ళేందుకు యోగ్యులు కారు, అందుకే శ్రీమతముపై నడవడం లేదు అని భావించడం జరుగుతుంది. ఇది ఉన్నదే ఆసురీ రావణ సాంప్రదాయము. రావణుడిని ప్రతి సంవత్సరము కాలుస్తారు కదా. ఇది ఒక చిహ్నము. ప్రతి సంవత్సరము రాఖీని కూడా కట్టించుకుంటారు ఎందుకంటే పవిత్రంగా ఉండరు. రాఖీని కట్టించుకుంటారు, మళ్ళీ అపవిత్రంగా అవుతారు, అందుకే ప్రతి సంవత్సరము రాఖీని కట్టించుకుంటారు. రాఖీ పవిత్రతకు గుర్తు. మేము పవిత్రముగా ఉంటాము అని ప్రతిజ్ఞ చేయండి - అని చెప్తూ వికారులకు రాఖీని పంపుతారు. పవిత్రముగా అవ్వడం ద్వారా 21 జన్మలు రాజ్య-భాగ్యాన్ని పొందుతారు.

బాబా అంటారు - నేనే వచ్చి మిమ్మల్ని అందరినీ పూజ్యులుగా తయారుచేస్తాను. ఇప్పుడు మీరు పూజారులుగా ఉన్నారు. దేవతలకు, రాయి-రప్పలకు పూజలు చేస్తూ ఎదురుదెబ్బలు తింటూ ఉంటారు. నేను మిమ్మల్ని ఈ ఎదురుదెబ్బల నుండి విడిపించి పూజ్యులుగా, లక్ష్మీ-నారాయణులుగా తయారుచేస్తాను. మీరు ఇక్కడకు నరుని నుండి నారాయణునిగా అయ్యేందుకే వచ్చారు. అర్ధకల్పం మాయ వలన పీడించబడ్డారు, ఇప్పుడు మీరు వచ్చి పరమపిత పరమాత్ముని శరణును తీసుకున్నారు. మమ్మా కూడా తీసుకున్నారు. ఈ బాబా కూడా శివబాబా శరణును తీసుకున్నారు. వారికి తమదంటూ శరీరం లేదు. వారి పేరే శివ. శివబాబా పేరు ఎప్పుడూ మారదు. మనుష్యాత్మల పేరు మారుతూ ఉంటుంది. 84 పేర్లు లభిస్తాయి. ఈ విషయాల గురించి మనుష్యులకు తెలియదు. 84 జన్మలు అని కూడా అంటారు కానీ 84 జన్మలను ఎవరు తీసుకుంటారు, ఇది ఎవరికీ తెలియదు. భారతవాసులు, ఎవరైతే దేవీ-దేవతలుగా ఉండేవారో, వారే 84 జన్మలు తీసుకుంటారు. ఇది అనంతమైన డ్రామా. దీని గురించి మనుష్యులే తెలుసుకోవాలి. గాడ్ ఫాదర్ స్వర్గ రచయిత కావున తప్పకుండా స్వర్గ వారసత్వము లభించాలని మీకు తెలుసు. భారత్ స్వర్గముగా ఉండేది. ఆ వారసత్వాన్ని తర్వాత మాయా రావణుడు లాక్కున్నాడు. ఇప్పుడు మళ్ళీ మాయపై విజయాన్ని పొందాలి. మాయను జయిస్తే జగత్తును జయించినట్లే. రావణుడి చేతిలో ఓడిపోతే అసురులుగా అవుతారు, ఇప్పుడు దేవతలుగా అవ్వాలి. ముళ్ళను మొగ్గలుగా, మొగ్గలను మళ్ళీ పుష్పాలుగా తయారుచేయాలి. మాయా తుఫానులు రావడంతో మొగ్గలు లేక పుష్పాలు రాలిపోతాయి. మాతా-పితలకు చెందినవారిగా అయి మళ్ళీ వదిలి వెళ్ళిపోతారు. ఇది అర్థం చేసుకోవలసిన విషయం కదా. తిథి, తారీఖు సహితముగా ఋజువునిచ్చి అర్థం చేయించడం జరుగుతుంది - ఇది మనుష్య సృష్టి యొక్క తలక్రిందుల వృక్షము, బీజము పైన ఉన్నారు, కావుననే ఓ గాడ్ ఫాదర్ అంటూ తలచుకుంటారు కదా. ఇది అర్థం చేసుకోవలసిన చాలా గొప్ప జ్ఞానము. ఆత్మలందరి తండ్రి ఎవరైతే ఉన్నారో వారినే స్మృతి చేస్తారని పిల్లలైన మీరు అర్థం చేసుకుంటారు. మనము సోదరులము. అందరికీ తండ్రి నుండి వారసత్వం లభించాలి. దీనినే సోదరభావం అని అంటారు. మీరు పరస్పరంలో సోదరులు, వారసత్వం తండ్రి నుండి లభించాలి. తండ్రి అందరికీ సుఖ-శాంతుల వారసత్వాన్ని ఇస్తారు. తండ్రి వచ్చి టీచరు రూపంలో చదివిస్తారు, మళ్ళీ సద్గురువుగా అయి తమతో పాటు తీసుకువెళ్తారు. సత్యము అని ఒక్క గాడ్ ఫాదర్ నే అనడం జరుగుతుంది. ఇది వారి సత్సంగము. సత్యమైనవారి సాంగత్యము తీరానికి చేరుస్తుంది. ఇప్పుడు వినాశనము జరగనున్నది. అందరూ శాంతిధామానికి, సుఖధామానికి వెళ్ళాలి. నా నావను తీరానికి చేర్చండి, మేము విషయ సాగరములో మునిగి ఉన్నాము అని అంటారు. కావున శాంతిధామానికి, సుఖధామానికి తీసుకొని వెళ్ళేందుకు తండ్రి రావలసి ఉంటుంది. అర్ధకల్పం సుఖధామము, అర్ధకల్పం దుఃఖధామము. ఈ భారత్ పూర్తిగా పతితముగా, భోగీగా అయిపోయింది. యోగీ అని అనరు. సత్య, త్రేతాయుగాలను యోగేశ్వరుని రాజ్యము అని అంటారు. శ్రీకృష్ణుడిని యోగేశ్వరుడు అని అంటారు. ఈశ్వరునితో యోగాన్ని జోడించి పదవిని పొందాలి. అది మీరు పొందుతున్నారు. తండ్రి ఎంత మంచి రీతిలో అర్థం చేయిస్తారు. అర్థం చేయించేవారు జ్ఞాన సాగరుడు. మనుష్యులు జ్ఞాన సాగరులు కారు. వీరు (బాబా) స్వయాన్ని జ్ఞాన సాగరుడు అని చెప్పుకోరు. మీరు ఇప్పుడు మాస్టర్ జ్ఞాన సాగరులుగా అవుతున్నారు. జ్ఞాన సాగరుడి నుండి మొత్తం జ్ఞానాన్ని మింగేస్తారు. ఏ విధంగా టీచర్ ద్వారా బ్యారిస్టరీ జ్ఞానాన్ని విద్యార్థులు మింగేస్తారు, ఆ తర్వాత బ్యారిస్టర్లుగా అవుతారు. మీరు మొత్తం జ్ఞాన సాగరమంతటినీ మింగేస్తారు. మొత్తం జ్ఞానమంతా వచ్చేస్తుంది, అప్పుడు మీరు ప్రారబ్ధాన్ని పొందుతారు. తండ్రి నిర్వాణధామానికి వెళ్ళిపోతారు. పిల్లలైన మీరు నంబరువారు పురుషార్థానుసారముగా వారసత్వాన్ని తీసుకుంటారు. ఈ జ్ఞానము ద్వారా మీరే దేవీ-దేవతలుగా, సదా సుఖవంతులుగా అవుతారు. ఇప్పుడు మీరు ఈశ్వరుని శరణులోకి వస్తారు. బాబా మిమ్మల్ని 21 జన్మల కొరకు మాయ బంధనాల నుండి విడిపిస్తారు. తండ్రి ఎంత సహజం చేసి అర్థం చేయిస్తారు. పారసబుద్ధి కలవారిగా అయ్యేవారు ఎవరైతే ఉంటారో, వారే అలా అవుతారు.

మేము బాబా నుండి కల్ప-కల్పము వారసత్వాన్ని తీసుకుంటామని మీరు అర్థం చేసుకుంటారు. మాయ లాక్కుంటుంది, మళ్ళీ నేను వచ్చి మీకు సుఖ-శాంతుల వారసత్వాన్ని ఇస్తాను. రావణుడు దుఃఖపు వారసత్వాన్ని

ఇస్తాడు, రాముడు సుఖపు వారసత్వాన్ని ఇస్తారు. ఎన్ని జన్మలు కొరకు మరియు ఎంత సమయం దుఃఖము మరియు సుఖపు వారసత్వం లభిస్తుంది - ఇది కూడా మీకు మొత్తం తెలియజేస్తారు. తండ్రి అంటారు - కేవలం తండ్రినైన నన్ను స్మృతి చేయండి, ఆత్మనైన నేను పరమపిత పరమాత్ముని సంతానాన్ని. కేవలం తండ్రిని స్మృతి చేస్తూ ఉన్నట్లయితే మీ వికర్మలు వినాశనమవుతాయి. మీరు వికర్మాజీత్ రాజులుగా అవుతారు. వికర్మాజీత్ రాజు యొక్క కాలం ఒకటి నుండి ప్రారంభమయ్యింది, ఆ తరువాత విక్రముని కాలం 2500 సంవత్సరాల తర్వాత ప్రారంభమవుతుంది. భారతవాసులకు రెండు కాలాలు ఉన్నాయి - వికర్మాజీత్ కాలము మరియు విక్రముని కాలము. విక్రముని కాలము గురించి అందరికీ తెలుసు, వికర్మాజీత్ కాలం గురించి మర్చిపోయారు. ఇది చదువు.

చూడండి, మురళీ కూడా ఎంత ట్రావెల్ (యాత్ర) చేస్తుంది. లేదంటే గోప-గోపికలకు మురళీ ఎలా అందుతుంది? టేపులు కూడా వెళ్తాయి. అన్ని సెంటర్లలోనూ టేపులను వింటూ ఉంటారు. ఈ మురళీ అద్భుతమైనది. దీని కొరకే గోపికలు తపించేవారు అని గాయనము ఉంది. తండ్రి అంటారు, నేను పతిత ప్రపంచంలోకే వస్తాను. సత్యయుగములో దేవతలకు అపారమైన సుఖము ఉంటుంది. ఇంతటి సుఖాన్ని ఎవ్వరూ పొందలేరు. వజ్ర-వైఢూర్యాల మహళ్ళలో ఉంటారు. ఇక్కడైతే బంగారము ఎంత ఖరీదైనది. అక్కడైతే మీరు బంగారు ఇటుకలతో మహళ్ళను తయారుచేస్తారు. మళ్ళీ అందులో వజ్రాలు పొదగబడి ఉంటాయి. తండ్రి పిల్లలను ఎలాంటివారి నుండి ఎలాంటివారిగా తయారుచేస్తారు! కేవలం పవిత్రంగా ఉంటామని ప్రతిజ్ఞను చేయాలి. క్రోధమనే భూతము ఉండకూడదు. వీరిలో భూతము ప్రవేశించింది, వీరి నుండి పక్కకు వచ్చేయాలి అని భావించడం జరుగుతుంది. ఇప్పటికీ ఇంకా మోహము దూరమవ్వనివారు చాలా మంది ఉన్నారు. ఏ విధంగా కోతికి మోహము ఉంటుంది కదా, అదే విధంగా పిల్లలు మొదలైనవారిలో మోహము చిక్కుకొని ఉంటుంది. కోతిలో అన్నింటికన్నా ఎక్కువ వికారాలు ఉంటాయి. ఇప్పుడు మిమ్మల్ని కోతుల నుండి మందిర యోగ్యులుగా తయారుచేస్తున్నారు.

రక్షాబంధనం యొక్క రహస్యాన్ని కూడా అర్థం చేయించారు. రాఖీ కట్టే విషయము కాదు. ఇక్కడ తండ్రితో ప్రతిజ్ఞ చేయడం జరుగుతుంది. మధురమైన బాబా, అనంతమైన బాబా, అర్ధకల్పం భక్తులమైన మేము మిమ్మల్ని స్మృతి చేసాము, ఇప్పుడు వైకుంఠానికి యజమానులుగా తయారుచేసేందుకు మీరు వచ్చారు, అందుకే మేము మీకు సహాయకులుగా అవుతాము. ఎప్పుడూ అపవిత్రంగా అవ్వము, పవిత్రముగా అయి భారత్ ను పవిత్రముగా తయారుచేస్తాము అని మేము ప్రతిజ్ఞ చేస్తాము. ఇది ఎంత సహజమైన విషయము! అచ్చా!

మధురాతి-మధురమైన సికీలధే పిల్లలకు మాత-పిత బాప్ దాదాల ప్రియస్మృతులు మరియు గుడ్ మార్నింగ్. ఆత్మిక పిల్లలకు ఆత్మిక తండ్రి నమస్తే.

ధారణ కొరకు ముఖ్య సారము:-

1. శ్రీమతమనుసారముగా పతిత మనుష్యులను పావన దేవతలుగా తయారుచేసే సేవను చేయాలి. తండ్రికి పూర్తి-పూర్తి సహాయకులుగా అవ్వాలి.

2. జ్ఞాన సాగరుని జ్ఞానమంతటినీ మింగేయాలి. తండ్రి స్మృతితో వికర్మలను దగ్ధం చేసుకొని వికర్మాజీతులుగా అవ్వాలి.

వరదానము:- ఏ డ్యూటీని నిర్వహిస్తున్నా కానీ స్వయాన్ని సేవాధారిగా భావిస్తూ సేవ చేసే డబుల్ ఫలానికి అధికారీ భవ

ఏ కార్యాన్ని చేస్తున్నా సరే, ఆఫీసుకు వెళ్తున్నా లేక వ్యాపారము చేస్తున్నా సరే - సదా స్మృతి ఉండాలి - సేవ కొరకు ఈ డ్యూటీని నిర్వహిస్తున్నాను, సేవా నిమిత్తముగా దీనిని చేస్తున్నాను - అప్పుడు సేవ మీ వద్దకు స్వతహాగా వస్తుంది మరియు ఎంతగా సేవ చేస్తారో అంతగా సంతోషము పెరుగుతూ ఉంటుంది. భవిష్యత్తు కొరకైతే జమ అవుతుంది కానీ ప్రత్యక్ష ఫలంగా సంతోషము లభిస్తుంది. కావున డబుల్ ఫలానికి అధికారులుగా అవుతారు. స్మృతి మరియు సేవలో బుద్ధి బిజీగా ఉన్నట్లయితే ఎల్లప్పుడూ ఫలాన్ని తింటూ ఉంటారు.

స్లోగన్:- ఎవరైతే సదా సంతోషంగా ఉంటారో, వారు స్వయానికి మరియు సర్వులకు ప్రియంగా అనిపిస్తారు.